# కాంగ్రెస్‌కు ఓటేస్తే ..అంధకారమే

## తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి



పెద్దేముల్ : రుక్మాపూర్‌లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న నాయకులు, కార్యకర్తలు, గామస్తులు

పెద్దేముల్, నవంబర్ 13 : కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను చూసి మోసపోయి ఓటు వేస్తే...గ్యారెంటీగా మన బతుకులు చీకటిగా మారిపోతాయని తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కందనెల్లి, ఖానాపూర్, రుక్మా పూర్, రేగొండి, నెల్లిగడ్డతండా, కొండాపూర్, మదనంతాపూర్, ఎర్రగోడు తండా,మారేపల్లి తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు రావడంతో తాండూరులో కొత్త బిచ్చగాళ్లు తిరుగుతున్నారని ఆయచన పేరు తెలుసా? ఏ ఊరో తెలుసా? కనీసం ముఖం అయినా చూశారా? అని ప్రశ్నించారు. ఏనాడైనా ఎవరికైనా ఆర్థిక సాయం, పట్టెడు అన్నం అయినా పెట్టాడా? అలాంటి వాడు ఇప్పుడు ఊర్లలోకి వచ్చి ఓటు అడుగుతున్నాడని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ నారాయణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కరణం పురుషోత్తం రావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, నాయకులు బల్వంత్ రెడ్డి, అంజిల్ రెడ్డి,వెంకటేశ్ చారి,సర్వేశ్వర్ రెడ్డి,డివై ప్రసాద్, స్వరాజ్, మధు, నయిం, కిషన్ రావు, సయిద్, ముస్తఫా, శ్రీనివాస్‌రెడ్డి, సత్తార్‌ఖాన్, ఉపేందర్,రంగయ్య,మెహరాజ్ పటేల్, సంజయ్య గౌడ్,మన్నాన్‌పల్లి రవి,లక్ష్మణ్ నాయక్,ఆయా గ్రామాల సర్పంచులు హైదర్, చెంద్రయ్య, గోవర్ధన్, పాండునాయక్, శ్రావణ్‌కుమార్, యువనాయకులు సంగమే శ్వర్, నాగేష్, అర్జున్‌కుమార్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రచారంలో ఎమ్మెల్యే భార్య, తల్లీ ...

తాండూరు, నవంబర్ 13: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దళారుల రాజ్యంతో పాటు మళ్లీ కరెంటు కష్టాలు మొదలైతయ్ అని బీఆర్‌ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డి భార్య ఆర్తిరెడ్డి, తల్లి ప్రమోదిని అన్నారు. సోమవారం తాండూరు మండలంలో ఆర్తిరెడ్డి, యాలాల, బషీరాబాద్ మండలంలో ప్రమోదిని స్థానిక నేతలతో కలిసి బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుర్చీ కోసం కొట్లాడే కాంగ్రెస్‌కు ప్రజలను పట్టించుకునేంత సమయం ఉంటుందా అని ప్రశ్నించారు. ప్రజల గురించి నిత్యం ఆలోచించే సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. ప్రజల కోసం నిత్యం పరితపించే తాండూరు ముద్దుబిడ్డ బీఆర్‌ఎస్ అభ్యర్థి పంజుగుల రోహిత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తొమ్మిదిన్నర ఏండ్ల బీఆర్‌ఎస్ పాలనలో తాండూరు నియోజకవర్గంలో రూ.1672.49 కోట్లతో అభివృద్ధి, రూ.1648.12 కోట్లతో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు వెల్లడించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే ఎకరానికి రూ.16 వేల రైతు బంధు, సౌభాగ్యలక్ష్మి పేరుతో పేద మహిళలకు రూ.3000, రూ.400లకే వంటగ్యాస్, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా సౌకర్యం, కేసీఆర్ ఆరోగ్యరక్ష ద్వారా వైద్య చికిత్సలకు రూ.15 లక్షలు, రేషన్‌పై సన్న బియ్యం, అర్హులైన వారికి రూ.5016 ఆసరా పెన్షన్లు, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు, స్వశక్తి మహిళా గ్రూపులకు భవనాలతో పాటు పలు నూతన పథకాలను ప్రవేశ పెట్టనున్నట్లు వివరించారు. అభివృద్ధి కొనసాగాలంటే కారుకే ఓటేయాలని సూచించారు.



తాండూరు: అంతారంలో ప్రచారం చేస్తున్న ఆర్తిరెడ్డి



తాండూరు: ఇంటింటికి వెళ్లి రోహిత్‌రెడ్డికి ఓటేయాలని కోరుతున్న ప్రమోదిని

## ప్రచారంలో దూసుకుపోతున్న కారు



ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ఆనంద్ సతీమణి డాక్టర్ సబిత

వికారాబాద్, నవంబర్ 13 : బీఆర్‌ఎస్ పార్టీ చేపట్టిన పథకాలు ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతున్నాయని, బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలకు సంక్షేమ పాలన అందుతున్నదని వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్ సతీమణి డాక్టర్ సబిత అన్నారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆలంపల్లిలో ఎమ్మెల్యే ఆనంద్‌కు మద్దతుగా గడప గడపకు తిరుగుతూ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. బొట్టుపెట్టి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. మహిళలతో కలిసి బతుకమ్మ అడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత వికారాబాద్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. వికారాబాద్ ప్రాంతానికి అధిక నిధులు తీసుకొచ్చారన్నారు. బ్రిడ్జి నిర్మాణం, మెడికల్ కళాశాల, తదితర అభివృద్ధి పనులు జరిగాయని వివరించారు. కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతు బంధు, 24 గంటల ఉచిత కరెంట్, మిషన్ భగీరథ నీరు, రైతు బీమా, ఆసరా పింఛన్లు వంటి తదితర పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధి పరుస్తున్నారని తెలిపారు. అభివృద్ధి చేసే నాయకుడిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. నిత్యం ప్రజల్లో ఉండి సమస్యలు తెలుసుకునే నాయకుడు ఎమ్మెల్యే ఆనంద్ అన్నారు. 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తూ వచ్చిందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కాంగ్రెస్ హయాంలో ఎందుకు అమలు చేయ లేదని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉన్న అంశాలను వివరించారు. ఆమె వెంట పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు పుష్పలతారెడ్డి, అనిత, రాజ్యలక్ష్మి, నాయకులు నర్సింహులు, రాంచందర్ ఉన్నారు.

### తాండూరు వాసివి అయితే..

## కులకచర్లలో రాజకీయాలెందుకు



విలేకరుల మాట్లాడుతున్న పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి

యాలాల్, నవంబర్ 13: తాండూరులో 25 సంవత్సరాల నుంచి ఓటు హక్కు ఉన్నదని, తాను లోకల్ అని చెప్పుకొనే కాంగెస్ అభ్యర్థి మనోహర్ రెడ్డి 20 సంవత్సరాల కిందట కులకచర్లలో జడ్పీటీసీగా ఎలా పోటీ చేశావు అని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి ప్రశ్నించారు. మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాండూరు వాసివే అయితే కులక చర్లలో పీఏసీఎస్ చైర్మన్ ఎట్లా అయ్యావని ప్రశ్నించారు. తాండూరు ప్రజలు నీ జిమ్మిక్కులను నమ్మే పరిస్థితి లేద న్నారు. యాలాల పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే పీఏసీఎస్ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాములు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌లోకి కాంగ్రెస్ నేతలు



మర్పల్లి, నవంబర్ 13 : బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధితో పాటు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మధుకర్ అన్నారు. సోమవారం మండలంలోని బూచన్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన పాపయ్య, శ్రీనివాస్, దేవరాజు, ప్రభాకర్, అశోక్‌లతో పాటు మరికొంత మంది నాయకులు మధుకర్ సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకుని బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలో పెట్టిన పథకాలు నచ్చి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేసి కారు గుర్తుకు ఓటు వైసి ఎమ్మెల్యే ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుని గ్రామాలు మరింతగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సావిత్రి అనంతయ్య, బీఆర్‌ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## మూడు నామినేషన్లు తిరస్కరణ

తాండూరు, నవంబర్ 13: అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల పర్వం పదో తేదీతో ముగియడంతో సోమవారం అభ్యర్థుల నామినేషన్లను అధికారులు పరిశీలించారు. తాండూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు 28 మంది 37 నామినేషన్లు దాఖలు చేయగా మూడు నామినేషన్లు తిరస్కరించినట్లు తాండూరు ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రావు తెలిపారు. బీజేపీ నుంచి వేసిన యు.రమేశ్‌కుమార్, బీఆర్‌ఎస్ నుంచి వేసిన ప్రమోదిని దాఖలు చేసిన నామినేషన్లలో బీఫాంతో పాటు ప్రపోజల్స్ వివరాలు సమర్పించక పోవడంతో తిరస్కరించారు. డీఆర్‌పీ నుంచి నామినేషన్ వేసిన పి.అజయ్‌రెడ్డి వయస్సు 22 సంవత్సరాలే ఉండడంతో తిరస్కరించినట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా పోటీ చేయాల్సిన అభ్యర్థికి 25 సంవత్సరాలు ఉండాలని సూచించారు.

## నేడు వికారాబాద్‌కు ఓవైసీ

వికారాబాద్, నవంబర్ 13 : వికారాబాద్ పట్టణానికి మంగళవారం ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ రానున్నట్లు వికారాబాద్ మైనార్టీ పెద్దలు తెలిపారు. సోమవారం పట్టణంలోని చిగుళ్లపల్లి మైదానంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ పట్టణంలో పెద్ద ఉత్తున నిర్వహిస్తున్న జల్సా హాలత్ హే ఆజ్ర కార్యక్రమానికి మైనార్టీలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

## మత్తు పదార్థాలపై నిఘా : ఎస్పీ

వికారాబాద్, నవంబర్ 13 : జిల్లాలో కట్టుదిట్టంగా వాహనాల తనిఖీలు నిర్వహించి సరైన పత్రాలు చూపకుండా నగదు తరలిస్తున్న వారిపైన కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ కోటిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు రూ, 2,54,24,951 సీజ్ చేసినట్లు ప్రకటించారు. మత్తు పదార్థాల పైన నిఘా పెట్టి రూ. 17,44,697 విలువ గల 3,456 లీటర్ ల మద్యం, రూ. 3,45,000 విలువ గల 14 కేజీల గంజాయి సీజ్ చేసినట్లు తెలిపారు. సరైన ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.22.90లక్షల 45 తులాల బంగారు ఆభరణాలు, 42 సెల్ ఫోన్స్, 45 టీ ప్లాస్క్ లు, 708 పర్ఫ్యూమ్ బాటిళ్లు సీజ్ చేయడంతో పాటు, పలువురిపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## మృత్యుంజయురాలు..



యాలాల్, నవంబర్ 13: మూడు రోజులుగా మృత్యువుతో పోరాడింది ఓ వృద్ధురాలు. వివరాల్లోకి వెళ్లితే... తాండూరు మున్సిపల్ పరిధిలోని గీతా మందిర్ సాయిపూర్ ప్రాంతానికి చెందిన వృద్ధురాలు కోసి భారతమ్మ(75) గత రెండు రోజులుగా కనిపించకుండా పోయింది. ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు తాండూరు రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ తదితర ప్రదేశాలలో వెతికినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. ఇంటికి దగ్గరలో రోడ్డు వెడల్పు కోసం తీసిన మురుగు కాలువలో ఉండవచ్చన్న అనుమానంతో సోమవారం మున్సిపల్ కార్మికులతో వెతికించగా సాయం త్రం 5 గంటల ప్రాం తంలో ఆచూకీ లభ్యమైంది. వెంటనే ఆమెను పైకి తీసి దగ్గరలోని ఎస్వీఆర్ ఆసుపత్రికి తరలించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకొన్నారు. మృత్యుంజయురాలు భారతమ్మ అంటూ కాలనీ వాసులు ఆమె కుటుంబ సభ్యులతో తమ ఆనందాన్ని పంచుకొన్నారు.



తాండూరు రూరల్, నవంబర్ 13 : ఎన్నికల నేపథ్యంలో కర్ణాటక నుంచి తెలంగాణలోకి మద్యం, డబ్బు రాకుండా అడ్డుకోవాలని జిల్లా అడి షనల్ ఎస్పీ మురళీధర్ అన్నారు. చెక్‌పోస్టు వద్ద నిఘా ఉంచాలని ఆదేశించారు